epaper.telanganachowrasta.com
www.telanganachowrasta.com


# తెలంగాణ చౌరస్తా

వాయిస్ ఆఫ్ డెమోక్రసీ

సంపుటి: 01
సంచిక:349

24 క్యారెట్లు 144,220.00 | కిలో వెండి 2,40,000.00 | chourastha Digitals | 22.07.2026 బుధవారం, హైదరాబాద్


## విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని పెంచాలి



- విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు ఉండొద్దు
- ఆధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం
- గత సర్కార్ యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను నిర్లక్ష్యం చేసింది
- త్వరలో సింగరేణి గనుల్లో పర్యటిస్తానని వెల్లడి

2లో





## మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ మెరుపు ధర్నా

**విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా ప్రధాని నివాసం వద్ద రాహుల్.. ప్రియాంక, ఇతర కాంగ్రెస్ నాయకుల బైఠాయింపు**

> “నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ అంశంపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జ్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మంగళవారం దేశ రాజధాని కల్యాణమార్గ్‌లోని ప్రధాని మోదీ నివాసం వద్ద మెరుపు ధర్నా చేపట్టింది. కాక్రేచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలతో కలిసి ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.

- చేతులను తాళ్లతో బంధించుకుని వినూత్నంగా నిరసన
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర రాజీనామాకు డిమాండ్
- ప్రశ్నాపత్రాల లీకేజీపై పార్లమెంట్‌లో చర్చ, కేంద్ర హోంమంత్రి వివరణకు పట్టు
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబాలకు పరిహారం, లాఠీచార్జిపై విచారణ చేయాలి
- బలవంతంగా అదుపులోకి రాహుల్, ప్రియాంక
- మందిర్‌మార్గ్ పోలీస్‌స్టేషన్‌కు ప్రియాంక తరలింపు సోనియా పరామర్శ
- ఛత్రసాల్ స్టేడియానికి రాహుల్‌గాంధీ.. ముక్కుకు గాయం.. రక్తస్రావం
- కొద్దిసేపటి తర్వాత ఇద్దరిని విడుదల చేసిన ఢిల్లీ పోలీసులు

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**
అగ్రనేతలంతా చేతులను తాళ్లతో బంధించుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఉదయం మొదలైన నిరసన హైడ్రామా నడుమ సాయంత్రం వరకు సాగింది. సాయంత్ర ప్రాంతంలో ఢిల్లీ పోలీసులు నిరసన ప్రదేశానికి చేరుకున్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా, అఖిలేష్ యాదవ్‌ను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ధర్నా ప్రదేశం నుంచి వారిని బలవంతంగా ప్రత్యేక వాహనాల్లో వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. ఛత్రసాల్ స్టేడియానికి రాహుల్‌ను తరలించగా, మందిర్‌మార్గ్ పోలీస్‌స్టేషన్‌కు ప్రియాంకను తీసుకెళ్లారు. తర్వాత ప్రధాని నివాసం చుట్టూ భారీగా భద్రతా దళాలను మోహరింపజేశారు. ధర్నా కొనసాగిస్తున్న ఆందోళనకారులను అక్కడి నుంచి ఖాళీ చేయించారు. మందిర్‌మార్గ్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ప్రియాంకా గాంధీని పరామర్శించేందుకు ఆమె తల్లి, ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ వెళ్లారు.పోలీసులు అందుకు ససేమిరా అన్నారు. సోనియా గాంధీ గట్టిగా నిలదీయగా, అనంతరం పోలీస్‌స్టేషన్‌లోకి అనుమతించారు.రాహుల్, ప్రియాంకను పోలీసులు బలవంతంగా తరలించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు సిద్ధమవుతుండగా, పోలీసులు ఇంతలోనే రాహుల్, ప్రియాంకను విడుదల చేయడంతో పార్టీ

।మిగతా 2 లో।



## పనుల్లో వేగం పెంచండి

- కొడంగల్ ఎత్తిపోతల పనులు సకాలంలో పూర్తి చేయాలి
- సెప్టెంబరులోగా భూసేకరణ పూర్తి చేయాలి
- భూ నిర్వాసితులకు వారం రోజుల్లో ఇంటి పట్టాలివ్వాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- హకీంపేట్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులపై సమీక్ష

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేట్‌లో చేపడుతున్న ఎడ్యుకేషన్ హబ్ యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల్లో వేగం పెంచాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాదు నుంచి హెలికాప్టర్‌లో దుద్యాల మండలం హకీంపేట్ గ్రామానికి చేరుకున్నారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
నిర్మాణ పనులు నిదానంగా సాగడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసంతృప్తి చేశారు. ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఎడ్యుకేషన్ హబ్ పనులు వేగవంతంగా కొనసాగాలని ఆదేశించారు. ఎడ్యుకేషన్ హబ్ లో పనులకు సంబంధించి నెలవారీ పురోగతిని ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. పనులు అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల పట్టాల కేటాయింపులపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు వారం రోజుల్లో ఇంటి


।మిగతా 2 లో।

## సర్‌ను సకాలంలో పూర్తి చేయాలి



- డీఈఓలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్
- డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి
- ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్ లైన్ లో సమర్పిస్తే సరిపోద్ది
- హార్డ్ కాపీ కోసం బీఎల్‌ఓలు ఓటర్లును ఇబ్బంది పెట్టొద్దు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

2లో




## నాపై నమోదైన కేసును కొట్టేయండి

- హైకోర్టులో ఉదయ్ కృష్ణారెడ్డి పిటిషన్
- ఉదయ్ లైంగికంగా వేధించాడని మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు
- నేడు విచారణ చేపట్టనున్న హైకోర్టు
- ఉదయ్ ఆత్మహత్యాప్రయత్నం అంత డ్రామానే
- అతిగా మద్యం సేవించడం వల్లే ఆయన అపస్మారక స్థితిలోకి
- ప్రస్తుతం ఉదయ్ కృష్ణారెడ్డి ఆరోగ్యం నిలకడగానే
- పోలీసుల ప్రాథమిక దర్యాప్తు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసును కొట్టేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు బుధవారం విచారణ చేపట్టనుంది. ఉదయ్ కృష్ణారెడ్డి లైంగికంగా వేధించాడని, ట్రైనీ మహిళా ఐపీఎస్ ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదైంది.
హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ

।మిగతా 2 లో।



### వాంగ్‌చుక్‌కు హైకోర్టులో ఊరట

- మెదాంతా ఆస్పత్రికి తరలించేందుకు అనుమతి
- అభ్యంతరం లేదన్న కేంద్రం
- హైకోర్టు నిర్ణయానికి స్వాగతించిన వాంగ్‌చుక్ భార్య
- ఇంకా నిరాహార దీక్ష కొనసాగిస్తున్న వాంగ్‌చుక్
- సీజేపీ నిరసనలు
- నాలుగు ఎఫ్ఐఆర్లు నమోదు
- జంతర్‌మంతర్ వద్ద సీజేపీ నిరసన కొనసాగుతోంది

2లో

## రైతుల సంక్షేమం పట్ల సీఎంకు చిత్తశుద్ధి లేదు



- రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు
- యూరియా కష్టాలు, కరెంటు కోతలు
- రైతులు చనిపోయినా చీమకుట్టినట్లయినా లేదు
- వరంగల్ రైతు డిక్లరేషన్ ఏమైంది
- కాంగ్రెసోళ్లను ఉరికిచ్చి కొడితేనే రైతులకు న్యాయం
- 32 నెలలు దాటినా కాళేశ్వరం రిపేర్ చేయరా?
- మంచిర్యాల ఎమ్మెల్యే హద్దులు దాటొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, రైతులు చనిపోయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు చెప్పిన వరంగల్ రైతు డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు. 32 నెలలు దాటినా ఇప్పటికీ రైతులకు న్యాయం చేయడం లేదని, కాళేశ్వరం మరమ్మతులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.నాలుగు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిన

।మిగతా 2 లో।



## అట్టుడికిన పార్లమెంట్

**ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళన**

- నీట్ పేపర్ లీక్, విద్యార్థులపట్ల లాఠీచార్జీపై చర్చకు పట్టు
- విద్యార్థుల పట్ల క్రూరత్వంపై సమగ్ర చర్చ జరగాలి
- విద్యావ్యవస్థలో వైఫల్యాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి
- ప్రధాని ఎందుకు మౌనం వహిస్తున్నారు..?
- ఇప్పటికైనా ప్రధానమంత్రి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

2లో

# సర్‌ను సకాలంలో పూర్తి చేయాలి

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఈసీ ప్రధాన కార్యాలయం నుంచి మంగళవారం డీఈఓలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్‌లైన్‌లో సమర్పిస్తే హార్డ్ కాపీ కోసం బీఎల్‌ఓలు వారిని ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. ఓటర్ నమోదు ఫారాలు సమర్పించేటప్పుడు ఆధార్ కార్డు తప్పనిసరి అని చెప్పొద్దని సూచించారు. ఫారాల పూరింపు, ఇతర అంశాలపై ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించి, వారి ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలతో నిర్వహించే సమావేశాల్లో పారదర్శకతను పాటిస్తూ, సంబంధిత వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాలు, పురోగతి తక్కువ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వారంలోగా ప్రతి జిల్లాలో ఎన్యుమరేషన్ ప్రక్రియ 90శాతం పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. నోమ్యాపింగ్ కేటగిరీలో ఉన్న ఓటర్లను పూర్తి స్థాయిలో ధృవీకరించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఉప ప్రధాన ఎన్నికల అధికారి జివిఎస్. చారిలు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హనుమకొండ, తెలంగాణ చౌరస్తా:**

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 58వ జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ....వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో నాయిని రాజేందర్ రెడ్డికి ఉన్నతమైన పదవులు చేపట్టి వరంగల్ పశ్చిమను అభివృద్ధి పథంలో నడుపుతూ,వరంగల్ పశ్చిమ ప్రజల యొక్క ఆదరణ పొందుతూ,ముందుకు సాగుతున్న రాజేందర్ రెడ్డికి అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలు వర్ధిల్లాలని కోరుకుంటూ వరంగల్ పశ్చిమను తెలంగాణలోనే అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ తీగల ప్రేమ్చంద్, డాక్టర్ ఓ.రాజేందర్,మట్టెడ కుమార్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాంబరాజు,రాజకుమార్,ఎండి జాఫర్ ,భీమ వినయ్ కుమార్, మమ్మద్ కుర్షిత్,మార్త వరుణ్ బాబు,శివకుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్,సౌరం రాహుల్ వర్ధన్,యువజన కాంగ్రెస్ నాయకులు మింటూ,ఇల్లందుల వివేక్,లక్కీ, గాద వివేక్,కాకతీయ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాపై నమోదైన కేసును కొట్టేయండి

**తరువాయి భాగం**

ఐపీఎస్ పై లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలపై ఉదయ్ కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. కేసు నమోదైన తర్వాత మోతీనగర్‌లోని బంధువుల ఇంట్లో ఆత్మహత్యాప్రయత్నం చేసి, ఆస్పత్రి పాలైనట్లు సోమవారం ప్రచారం జరిగింది. అయితే అదంతా నాటకమని, సానుభూతి కోసమే ఇదంతా చేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. రక్త పరీక్షల్లో ఎలాంటి విష పదార్థాలు లేవని, అతిగా మద్యం సేవించడం వల్లే ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లారని, కేసును పక్కదారి పట్టించడానికే ఈ డ్రామా ఆడారని పోలీసులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఉదయ్ కృష్ణారెడ్డి ఆరోగ్యం నిలకడగానే ఉంది. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, ఇరుపక్షాల వాట్సప్ చాటింగ్‌లు, మొబైల్ డేటాను సేకరించి దర్యాప్తును ముమ్మరం చేశారు. ఆత్మహత్యాయత్నానికి ముందు సోషల్ మీడియా వేదికగా మహిళా ట్రైనీ ఐపీఎస్ చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని, చట్టంపై తనకు నమ్మకం ఉందని ఉదయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఓ లేఖ వెలుగులోకి వచ్చింది. ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్‌మేట్‌తో ఏడాదిగా సన్నిహితంగా ఉన్నానని, తన వద్ద వీడియో ఆధారాలు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. అయితే మద్యంమత్తులోనే ఈ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు భావిస్తున్నారు.నేషనల్ పోలీస్ అకాడమీలో చోటుచేసుకున్న ఘటనపై దర్యాప్తు చేసేందుకు అధికారులు అంతర్గతంగా కమిటీని ఏర్పాటుచేశారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. అనంతరం ఉదయ్ కృష్ణారెడ్డిపై చర్యలు తీసుకొనే అవకాశం ఉంది

# పనుల్లో వేగం పెంచండి

**తరువాయి భాగం**

పట్టాలను లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ ప్రభుత్వ ఉన్నత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇరిగేషన్‌పై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపు ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులు అన్నింటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సెప్టెంబరులోగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. మూడవ పంపు ఏర్పాటు కోసం అవసరం అయిన సివిల్ పనులన్నీ తనిఖీ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.పనుల విషయంలో తప్పుడు సమాచారం ఇస్తే అవసరమనుకుంటే సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి అధికారును హెచ్చరించారు. మొదటి విడత పనులు డిసెంబర్ వరకు పూర్తి చేస్తామని చెప్పిన ఇంజనీరింగ్ అధికారులు.. డిసెంబర్ 2027 వరకు ప్రతినెల ఎంత మేర పనులు పూర్తి చేయగలుగుతారు సంతకాలతో సహా వివరించాలని అధికారులను సూచించారు.సీఎం వెంట ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాసరాజ్ హోసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ టికే శ్రీదేవి, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియన్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీధర్, టిజి ఐసిబిసి, ఎండి శశాంక, కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

# మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ మెరపు ధర్నా

**తరువాయి భాగం**

శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి.

**రాహుల్ ముక్కు నుంచి రక్తం**

రాహుల్ గాంధీని బలవంతంగా తరలించే సమయంలో ముక్కులో నుంచి రక్తం రావడం కాంగ్రెస్ శ్రేణులను ఆందోళనకు గురిచేసింది. పోలీసులు బలవంతంగా ఆయన్ను తరలించే సమయంలో ఆయన ససేమిరా అన్నారని, దీంతో పోలీసులు బలవంతంగా ఈడ్చుకుంటూ తీసుకెళ్లారని పార్టీ శ్రేణులు ఆరోపించాయి. ఆ సమయంలోనే రాహుల్‌కు గాయమైందని, అందుకే ముక్కు రక్తస్రావమైందని ఆరోపిస్తున్నాయి.

**ఐదు డిమాండ్లతో ధర్నా**

కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ఐదు డిమాండ్లతో ధర్నా చేపట్టింది. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. నీట్ లీకేజీ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్, యావత్ దేశంపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రధాని మోదీ ఇప్పటికైనా మౌనం వీడాలని హితవు పలికారు.అలాగే, ప్రశ్నాపత్రాల లీకేజీపై పార్లమెంట్ లో చర్చ పెట్టాలని, సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమాధానం చెప్పాల్సిందేనని తేల్చిచెప్పారు. పేపర్ లీక్ కారణంగా మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడిన ప్రతి విద్యార్థి కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీజేపీ 'చలో పార్లమెంట్' ర్యాలీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని పట్టుబట్టారు.లాఠీచార్జ్‌లో క్షతగాత్రులైన ప్రియాంకగాంధీ మాట్లాడుతూ.. విద్యార్థుల ఉద్యమాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతున్నదని ఎద్దేవా చేశారు. అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల డిమాండ్లను వినడం ప్రధాని మోదీ కనీస బాధ్యత అని నొక్కి చెప్పారు. ప్రధాని కనీసం వారి డిమాండ్లను విని ఉంటే బాగుంటుందని హితవు పలికారు. ధర్నాలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేరళం సీఎం సతీశన్ పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ ఎదుట డిమాండ్లు**

ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ ధర్నా చేస్తున్న నేపథ్యంలో అక్కడికి కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ వెళ్లారు. వారు నిరసన తెలిపే ప్రాంతం, ధర్నాకు కేటాయించిన ప్రాంతం కాదని, కాంగ్రెస్ నేతలు తక్షణం అక్కడి నుంచి వెళ్లిపోవాలని రాహుల్‌కు కేంద్ర మంత్రి సూచించారు. దీంతో రాహుల్ స్పందిస్తూ.. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, విద్యార్థుల ఉద్యమంపై పార్లమెంట్‌లో చర్చకు మీ ఇస్తే నిరసన విరమించేది లేదని తేల్చి చెప్పారు.అలాగే, ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు. దీంతో కేంద్ర మంత్రి పెదవి విరుస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆయన వెంట కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సైతం ఉన్నారు.

**యువత భవిష్యత్‌కే రాహుల్ పోరాటం: సీఎం రేవంత్‌రెడ్డి**

యువత భవిష్యత్ కోసం రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జీ బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టారని పేర్కొన్నారు. ఆందోళనకు మద్దతుగా సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో పోస్టు పెట్టారు, యంగ్ ఇండియాకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు.

# వాంగ్‌చుక్‌కు హైకోర్టులో ఊరట

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

పరీక్షల నిర్వహణలో అవకతవకలకు వ్యతిరేకంగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి నుంచి గురుగ్రామ్‌లోని మెదాంతా ఆస్పత్రికి తరలించేందుకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. నచ్చిన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేందుకు అనుమతించకుండా సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వాంగ్చుక్ భార్య గీతాంజలి ఆంగ్మో దాఖలు అప్పీల్ను దాఖలు చేసింది. మంగళవారం దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం తక్షణమే మెదాంతాకు తరలించాలని ఆదేశించింది. మరోవైపు వాంగ్చుక్ మెదాంతాకు తరలించేందుకు తమకు అభ్యంతరం లేదని కేంద్రం తెలిపింది.సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్న ఎయిమ్స్ వైద్య బృందంతో పాటు ఆయన వ్యక్తిగత వైద్యుడితో కూడా ధర్మాసనం మాట్లాడింది. వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై నిరంతర వైద్య పర్యవేక్షణ అవసరమనే విషయంలో వైద్యులందరి అభిప్రాయం ఒకేలా ఉందని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో తన పరిస్థితిపై ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది.వాంగ్‌చుక్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అఖిల్ సిబల్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని, నిరాహార దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ నోటి ద్వారా ద్రవాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఆస్పత్రిలో తనపై పోలీసు నిఘా కొనసాగుతోందని, మొబైల్ ఫోన్ ఉపయోగించేందుకు అనుమతి లేదని వాంగ్‌చుక్ రాసిన లేఖను కూడా కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. మెదాంతాకు తరలిస్తే ఈ సమస్యలు పరిష్కారమవుతాయా అని ధర్మాసనం ప్రశ్నించగా, అవునని సిబల్ సమాధానమిచ్చారు.విచారణ సందర్భంగా కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, వాంగ్‌చుక్‌ను మెదాంతా ఆస్పత్రికి తరలించడంపై ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని కోర్టుకు తెలిపారు. అయితే, వైద్యుల సలహాలకు విరుద్ధంగా మెదాంతా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ కోరరాదని ఆయన స్పష్టం చేశారు. మెదాంతా పేరొందిన ఆస్పత్రి అని, అక్కడ చికిత్స పొందడంపై ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయదన్నారు. దీనికి అంగీకరించిన హైకోర్టు వాంగ్‌చుక్‌ను మెదాంతాకు తరలించాలని సూచించింది. సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలోని అన్ని వైద్య రికార్డులు, పరీక్షల నివేదికలను మెదాంతాకు అందజేయాలని పేర్కొంది.ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని వాంగ్చుక్ భార్య గీతాంజి ఆంగ్మో స్వాగతించారు. సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో వాంగ్‌చుక్‌కు చికిత్స కంటే నిర్బంధంలో ఉన్నట్టే అనిపించిందని ఆమె ఆరోపించారు. వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి ప్రాణాపాయ స్థాయిలో లేదని, జంతర్‌మంతర్ వద్దే ఆయన ఆరోగ్యాన్ని వైద్యులు పర్యవేక్షించవచ్చని అన్నారు. అయినప్పటికీ ఆస్పత్రికి తరలించడం అవసరం లేకపోయిందని ఆమె అభిప్రాయపడ్డారు. హైకోర్టు లిఖితపూర్వక ఉత్తర్వులు వెలువడిన వెంటనే వాంగ్చుక్ను మెదాంతా ఆస్పత్రికి తరలిస్తామని తెలిపారు.సీజేపీ నిరసనలు నాలుగు ఎఫ్ఐఆర్లు నమోదుమరోవైపు సీజేపీ చేపట్టిన సంసద్ చలో సందర్భంగా చోటుచేసుకున్న హింస, విధ్వంస ఘటనలపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించారు. ఈ ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, మరో రెండు కేసులు దాఖలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అశాంతి వెనక ప్రణాళిక ఉందని సూచించే అనేక కీలక ఆధారాలు సేకరించిన తర్వాతే, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పార్లమెంట్ స్ట్రీట్, కన్నాట్ ప్లేస్‌తో పాటు పలు పోలీస్ స్టేషన్లలో బీఎస్ఎన్, ఆయుధ చట్టం, ప్రజా ఆస్తుల విధ్వంస నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. సీసీటీవీల ఆధారంగా రాళ్ల దాడికి పాల్పడ్డ వారిని గుర్తిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో అనుమతి లేకుండా డ్రోన్లు ఎగరేసిన వారిపై చర్యలకు ఉపక్రమించారు. కాగా సోమవారం నాటి ఉద్రిక్తతల్లో 118 మందికి పైగా పోలీసులకు గాయాలయ్యాయని, 20కి పైగా వాహనాలు ధ్వంసమయ్యాయని పోలీసులు వెల్లడించారు. జంతర్‌మంతర్ వద్ద తమ నిరసన కొనసాగుతోందని సీజేపీ ప్రకటించింది.

# అట్టుడికిన పార్లమెంట్

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

నీట్ పేపర్ లీక్, విద్యారంగంలో వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'పార్లమెంట్ మార్చ్'లో విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. ఈ అంశంపై మంగళవారం ఉభయ సభల్లో ఆందోళనలు చేపట్టాయి. దీంతో పార్లమెంట్ స్తంభించింది. విద్యార్థులు, యువతపై దేశ రాజధానిలో పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా ఆప్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు, నినాదాలతో హోరెత్తించారు. అంతకుముందు లోక్‌సభను స్పీకర్ ఓంబిర్లా ప్రారంభించి ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు యత్నించారు. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభమైన రెండు నిమిషాల్లోనే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో ''లేవనెత్తిన అంశాలపై చర్చించేందుకు సభ్యులకు అవకాశం లభిస్తుంది'' అని బిర్లా అన్నారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో సభ ప్రారంభమైన తొమ్మిది నిమిషాల్లోనే మధ్యాహ్నం రెండు గంటలకు ప్యానెల్ స్పీకర్ సంధ్యా రే సభను వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలో పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు. ప్యానెల్ స్పీకర్ దిలీప్ సైకియా...నియమం 377 ప్రకారం సభ్యులు తమ స్థానాలలో కూర్చొని సభా కార్యకలాపాలను కొనసాగించాలని కోరారు. ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో సభను నాలుగు నిమిషాల్లోనే బుధవారానికి వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలోనూ అదే సీన్ కొనసాగింది. సభను చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను వినాలని కోరారు. "పేపర్ లీక్‌లు, నీట్ పరీక్షపై గళం విప్పుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ, బాష్పవాయువు ప్రయోగించారు. ప్రస్తుతం కొందరు విద్యార్థులు ఆస్పతుల్లో చికిత్స పొందుతున్నారు. వారి సమస్యలను వినాలి" అని ఖర్గే అన్నారు. దీంతో సభలో అధికార పార్టీ సభ్యులు లేచి కేకలు వేయడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ సభను ఏడు నిమిషాల్లోనే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్ష సభ్యుల ఆందోళన కొనసాగింది. చైర్మెన్ ఒక్క నిమిషంలోనే సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు వెల్‌లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ సింగ్ ఒక్క నిమిషంలోనే సభను బుధవారానికి వాయిదా వేశారు.

**లోక్‌సభ స్పీకర్‌తో ప్రతిపక్ష నేతల భేటీ**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో ప్రతిపక్ష నేతలు భేటీ అయ్యారు. లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడిన తరువాత, స్పీకర్ ఓం బిర్లాను ఆయన ఛాంబర్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రతిపక్ష ఎంపీలు కలిశారు.

**మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారు : రాహుల్‌గాంధీ**

విద్యావ్యవస్థలో వైఫల్యాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ 'పార్లమెంట్ మార్చ్' లో తమ గళం విప్పిన విద్యార్థులు, యువత పట్ల పోలీసుల అణచివేతపై స్పందించకుండా మోడీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. స్పీకర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల పట్ల క్రూరత్వంపై పార్లమెంటులో సమగ్ర చర్చ జరగాలని అన్నారు. అయితే ఈ అంశంపై చర్చించడానికి ప్రభుత్వ అనుమతి కావాలని స్పీకర్ అన్నారని తెలిపారు. "సోమవారం విద్యార్థులపై జరిగిన దారుణంపై, విద్యావ్యవస్థలోని వైఫల్యాలపై ప్రభుత్వానికి పూర్తి జవాబుదారీతనం లేకపోవడంపై పార్లమెంటు సమగ్రంగా చర్చించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. "ఈ దానికి మోడీ కనీసం క్షమాపణ కూడా చెప్పలేదు. విద్యా, పరీక్షా విధానం కొన్ని చెదపురుగుల వల్ల కుళ్లిపోయిందని దేశమంతటికీ తెలుసు. ఇప్పటికైనా ప్రధానమంత్రి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి" అని అన్నారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులను పోలీసులు కొట్టడం పూర్తిగా భారతీయ సంస్కృతికి విరుద్ధమని తెలిపారు. ఈ సమస్యను ప్రతిపక్షం మరుగున పడనివ్వదని, వీధుల్లోనూ, పార్లమెంటులోనూ విద్యార్థుల గొంతు వినిపిస్తూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# రైతుల సంక్షేమం పట్ల సీఎంకు చిత్తశుద్ధి లేదు

**తరువాయి భాగం**

సీఎం రేవంత్ ప్రభుత్వానికి, రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం అంకత్‌పల్లిలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు సదస్సుకు ఆయన హాజరయ్యారు. పిడుగుపాటుతో మరణించిన రైతుల కుటుంబాలను పరామర్శించి పార్టీ తరఫున రూ.5 లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.రైతులు సచ్చిపోతున్నా రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు చెప్పిన వరంగల్ రైతు డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు. 32 నెలలు దాటినా ఇప్పటికీ రైతులకు న్యాయం చేయడం లేదని, కాళేశ్వరం మరమ్మతులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రాజెక్టులను బాంబులతో పేల్చిన వారికి సాగునీటి విలువ ఎలా తెలుస్తుందని విమర్శించారు. నిరుద్యోగులకు రేవంత్ దొరికితే ఉరికిచ్చి కొడుతారని ఎద్దేవా చేశారు.సీఎం రేవంత్‌కు రెండే తెలుసునని ఒకటి ఓట్లు.. రెండు తిట్లు అని ఎద్దేవా చేశారు. మాది ఏ జాతి అని ప్రశ్నించే రేవంత్‌కు మేమిచ్చే సమాధానం ఒక్కటే, మాది తెలంగాణను ప్రేమించే జాతి అని స్పష్టం చేశారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన జాతి నీదని, ఎమ్మెల్యేలను నోట్లతో కొనే జాతి నీదని రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రజలకు వివరించారు.రైతుల పంటలను కొనుగోలు చేయరు, గిట్టుబాటు ధర ఇవ్వరు, యూరియా కోసం అనేక కష్టాలను రైతులు పడటమే కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు అని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో రకాల అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. వర్షానికి గోడ కూలీ రైతులు మరణిస్తే నేటికీ ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి సహాయం అందించలేదని విమర్శించారు. సాగునీటి అవస్థలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కేసీఆర్ పాలనలో నిరంతరాయంగా విద్యుత్, సమయానికి రైతుబంధు అందేవి. వ్యవసాయంలో పంజాబ్ను తలదన్నే రీతిలో తీర్చిదిద్దారు. కాళేశ్వరంతో కేసీఆర్‌కు పేరొస్తుందనే ఆ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు ఒకరోజు నీరు లేవంటారు.. రెండో రోజు మరో కథ చెపుతారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు' అని విమర్శించారు.

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వేధింపులను సహించేది లేదని, ఎమ్మెల్యే తన పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం గురించి మీ ముఖ్యమంత్రిని అడిగి అభివృద్ధి పనులు చేయండి, అనవసరంగా మా పార్టీ నాయకుల, కార్యకర్తల జోలికి రావద్దన్నారు.కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, జీవన్‌రెడ్డి, జోగు రామన్న, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి, సుంకే రవి, కోనేరు కోనప్ప, దుర్గం చిన్నయ్య, మాజీ ఫిల్మ్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, రాష్ట్ర నాయకులు విజిత్‌రావు, మాజీ డీసీఎమ్మెస్ తిప్పని లింగయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ లు ఎల్తాపు సుధాకర్, మాజీ సర్పంచ్ సొల్లు సురేష్, మాజీ యూత్ అధ్యక్షులు మారిశెట్టి సుమన్ పాల్గొన్నారు.

# విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని పెంచాలి

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

ఎల్‌నినో నేపథ్యంలో విద్యుత్ సంక్షోభాన్ని తట్టుకునేందుకు వీలుగా జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట స్థాయిలో విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ లో ఇంధనశాఖపై ఆయన సమీక్షించారు. విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జెన్‌కోలో పెరిగిన స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, దీర్ఘకాలిక సమయంలో బొగ్గు సరఫరాలో ఏర్పడే సవాళ్లు, భవిష్యత్ కార్యచరణ ప్రణాళిక తదితరాంశాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి సింగరేణి నుంచి ఏటా 14 వేల టన్నుల జీ9 గ్రేడ్ రకం బొగ్గును సరఫరా చేసేందుకు అన్ని రకాల అనుమతులు ఉన్నా, గత ప్రభుత్వం నిర్మాణ పనుల్లో జాప్యం చేసిందని విమర్శించారు.

ప్రాజెక్టు నిర్మాణంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించకపోవడంతో నేడు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండేండ్లలోనే 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించినట్టు చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో జెన్‌కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,180 మెగావాట్లకు చేరిందన్నారు. బొగ్గు సరఫరాలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, జెన్ కో థర్మల్ విద్యుత్ కేంద్రాలు 202526లో 27,908 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశాయన్నారు. రాష్ట్ర మొత్తం విద్యుత్ డిమాండ్‌లో 31 శాతం అవసరాలను ఆ సంస్థే సమర్థవంతంగా తీర్చిందని వివరించారు.

బొగ్గు సరఫరాలో ఇబ్బందులు ఉన్నా విద్యుత్ ఉత్పాదనలో జెన్ కో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని చెప్పడానికి ఈ గణాంకాలే నిదర్శమని చెప్పారు. బొగ్గు సరఫరాను మెరుగుపర్చి, విద్యుత్ అవసరాల్లో 40 శాతం మేర తీర్చగలిగే స్థాయికి ఆ సంస్థను తీర్చిదిద్దుతామనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2026లో వైటీపీఎస్ 5వ యూనిట్ ను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి, థర్మల్ పవర్ స్టేషన్లకు సరఫరా తదితర అంశాలను పరిశీలించేందుకు తాను క్షేత్రస్థాయి పరిశీలనకు వెళతానని భట్టి ఈ సందర్భంగా ప్రకటించారు. సమీక్షలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జెన్ కో సీఎండీ ఎస్. హరీష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# లోవోల్టేజ్ విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

- మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజయేందర్ రెడ్డి చొరవతో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**అబ్దుల్లాపూర్ మెట్,తెలంగాణ చౌరస్తా:** పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ 52వ డివిజన్ లోని నిత్యా అవెన్యూ కాలనీలో గత కొంతకాలంగా కాలనీవాసులను పీడిస్తున్న లోవోల్టేజ్ సమస్యకు మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజయేందర్ రెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో ఏర్పాటుచేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిత్యా అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్.వెంకటేశం,జి. అమర్ లింగం,పి. భాస్కర్ రెడ్డి,సి. రవీందర్ రెడ్డి,సి.హెచ్. ఆంజనేయులు,ఎన్.రామాదేవి,ఎం.సుబ్బారావు,నాగార్జున్,ఎం.దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ లో బీజేపీ నాయకుల పాదయాత్ర

- ప్రజా సమస్యలపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలి
- డివిజన్ అధ్యక్షుడు చిన్నగాలొల్ల రాజు

**కూకట్ పల్లి తెలంగాణ చౌరస్తా:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ బీజేపీ నాయకులు సోమవారం విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. ఎల్లమ్మబండ హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర ఎన్‌టీఆర్ నగర్ కాలనీ మీదుగా జయశంకర్ కాలనీ వరకు కొనసాగింది. డివిజన్ అధ్యక్షుడు చిన్నగాలొల్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, కేశవరావు, జిల్లా నాయకులు రామరాజు, మణిభూషణ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. పాదయాత్ర సందర్భంగా కాలనీల్లో పర్యటించిన నాయకులు స్థానిక ప్రజలతో మమేకమై డ్రైనేజీ, మంచినీటి సరఫరా, పారిశుధ్యం తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ నాయకులు ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారంలో మాజీ కార్పొరేటర్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కూడా అందించడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.అనంతరం సంబంధిత శాఖల అధికారులతో, సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడిన నాయకులు డ్రైనేజీ, మంచినీటి సరఫరా, పారిశుధ్య సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆలస్యం చేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.





ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేత యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా నియమింపబడిన పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ ను ఎల్బీనగర్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినబిఆర్ఎస్ నాయకులు బక్కి బాబు గౌడ్ తదితరులు.

*- ఎల్ బినగర్, (తెలంగాణ చౌరస్తా)*

# వెస్ట్ సాయి నగర్‌లో ఎస్ఐఆర్ ఓటరు మ్యాపింగ్ పరిశీలన

- అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి
- మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి,తెలంగాణ చౌరస్తా:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్ కాలనీలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న SIR ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలిస్తూ బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన SIR కార్యక్రమంలో అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. బీఎల్ఓలు ఇంటింటికీ అందజేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా పూర్తి వివరాలతో సక్రమంగా నింపి సమర్పించాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, దానిని ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. బూత్ లెవల్ అధికారులు పారదర్శకంగా, నిష్పాక్షికంగా SIR ప్రక్రియను నిర్వహించాలని సూచించిన ఆయన, ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి తొలగించే చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించడం ద్వారా ఓటరు జాబితా విశ్వసనీయతను మరింత పెంచాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటరు జాబితా కీలక పాత్ర పోషిస్తుందని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ చంద్ర, పోశెట్టి గౌడ్, సంతోష్ బిరాదర్, బీఎల్ఓలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలి

- ఎంపీడీవో మల్సూర్ నాయక్.

**తెలంగాణ చౌరస్తా నడిగూడెం:** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలో నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీని గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు గ్రామంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను గ్రామ ప్రజలందరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జూనియర్ అసిస్టెంట్ వంశి, నర్సరీ సేవకురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



# నేడు మహాసుదర్శన హోమం

- పెద్ద ఎత్తున హాజరుకానున్న భక్తులు

**అబ్దుల్లాపూర్ మెట్,తెలంగాణ చౌరస్తా:** రంగారెడ్డి జిల్లా అబ్లాపూర్ మెట్, మండలం గౌరెల్లి గ్రామంలో స్వయంబుగా వెలిసిన స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నేడు స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 8 నుండి స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అనంతరం ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో మహా సుదర్శన హోమం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ తెలిపింది. చైర్మన్ నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ చెంచాల శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్లు నీరుడు రాజు, గ్యార దివ్య దాస్, చెట్టి గారి రాజేష్, ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి సుదర్శన హోమ క్రతువును తిలకించి స్వామివారి ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదాలు తీసుకోవాలని కోరారు.





# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి

**ఎల్ బి నగర్,తెలంగాణ చౌరస్తా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం నూతనంగా నియమితులైన మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొడిగె స్వామి గౌడ్,లెక్చరర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు కళ్లెం నర్సింహారెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తమ నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్,జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి,జక్కిడి ప్రభాకర్ రెడ్డిలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని.. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అందరినీ కలుపుకొని పోయి రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సతీష్ రెడ్డి, నాయకులు నగేష్, ఎర్ర మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు జక్కిడి సత్యతేజ రెడ్డి, నర్సింహారావు, సుక్క వెంకటేష్, విట్టల్ రెడ్డి, యాదగిరి, కృష్ణ గౌడ్, రాము, రఘుపతి, లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విచారణ

**కమాన్ పూర్ తెలంగాణ చౌరస్తా:** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఇంటర్ బోర్డు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సోమవారం నాడు కళాశాల ప్రిన్సిపల్ పై వచ్చిన పలు ఆరోపణలపై విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే కళాశాలలో జరుగుతున్న అవకతవకల పై గతం. లో పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 2 వ తేదీన పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్పన విచారణ చేపట్టి నివేదికను పెద్దపల్లి కలెక్టర్ కి అందించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆ నివేదికను ఇంటర్ బోర్డు కు సమర్పించారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఏ.గోపాల్, మంచిర్యాల్ డీ ఐ ఈ ఓ అంజయ్య, పెద్దపల్లి డీ ఐ ఈ ఓ కల్పన లతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. విచారణలో భాగంగా కమిటి సభ్యులు సోమవారం నాడు కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది వాంగ్మూలాలను లిఖిత పూర్వకంగా సేకరించారు. విచారణ నివేదికను సిద్ధం చేసి బోర్డు డైరెక్టర్ కు సమర్పించిన అనంతరం, అందులోని నిర్ధారణల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విచారణ పై కళాశాల ప్రిన్సిపల్ కాశీమల్లసుధాకర్ ను వివరణ కోరగా, తనపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవాలని స్పష్టం చేశారు. చిరునామా లేని అనామక లేఖల ఆధారంగా తనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ విచారణపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఈ రోజు విచారణ చేపట్టారని ఆరోపించారు.





# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దగ్ధం

- ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి'
- పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో : తెలంగాణ చౌరస్తా :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైద్య విద్య ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీని ఖండిస్తూ కొత్తగూడెం బస్టాండ్ కూడలిలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రశ్నాపత్రాల లీకేజీలు విపరీతంగా పెరిగిపోయాయని ,నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.లీకేజీకి కారణమైన అసలు దోషులను వెంటనే అరెస్టు చేయాలని, విద్యార్థులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లాఠీఛార్జీలో గాయపడిన విద్యార్థులకు ఉచిత వైద్యం అందించాలని, లీకేజీల వల్ల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోకుండా కఠినమైన విద్యా చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు, ఎన్. సంజీవ్, పార్టీ నాయకులు వల్లోజు రమేష్, కల్తీ రాములమ్మ, లిక్కి నరేష్, శరత్, తాతారావు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ కుమార్‌కు ఓయూ డాక్టరేట్

- గూగుల్ గుర్తించని ఊరి నుండి ఓయూ వరకు.

**తెలంగాణ చౌరస్తా, సికింద్రాబాద్ :** నల్లగొండ జిల్లా చందంపేట మండలం కేంద్రంలోని పెద్దమూల గ్రామానికి చెందిన చేపూరి రామస్వామి, సుశీలల కుమారుడు చేపూరి ప్రేమ్ కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ డాక్టర్ పట్టాను ప్రకటించారు. ప్రొఫెసర్ వై. ఎఫ్. జయకుమార్ పర్యవేక్షణలో న్యాయ శాస్త్రంలో "సానుకూల వివక్ష (అఫర్మేటివ్ యాక్షన్) యొక్క నూతన కోణాలు - రాజ్యాంగ విధానం: ఒక విమర్శనాత్మక అధ్యయనం" అనే అంశంపై ప్రేమ్ చేసిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఆయనకు డాక్టరేట్ పట్టాను ప్రకటిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రేమ్ కుమార్ ఒకవైపు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నత విద్యాభ్యాసం కొనసాగిస్తూనే మరోవైపు తెలంగాణ మలిదశ ఉద్యమంలో, న్యాయ కళాశాల లో అనేక సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. కడు పేదరిక కుటుంబంలో, గూగుల్ కూడా గుర్తించలేని మారుమూల గ్రామంలో పుట్టిన ప్రేమ్ కుమార్ వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, స్నేహితులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. డా.ప్రేమ్ డా.బి.ఆర్.అంబేద్కర్ పే బ్యాక్ సొసైటీ స్ఫూర్తితో ముందుకు సాగుతు పలువురికి ఆదర్శంగా నిలిచారు.





# మేడిపల్లిలో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాలు

- పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి తెలంగాణ చౌరస్తా :** మేడిపల్లి పరిధిలోని ఓం విహార్ కాలనీలో ఎంఆర్‌ఓ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, ఎంఆర్‌ఓ వెంకట నర్సింహా రెడ్డి పరిశీలించారు.వజ్రేష్ యాదవ్ హెల్ప్ డెస్క్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నిర్ణీత సమయంలో సమర్పించాలని కోరారు.ఈ సందర్భంగా మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని హెల్ప్ డెస్క్‌ల నిర్వహణ, ఓటర్లకు అందిస్తున్న సేవలు మరియు ఎన్యూమరేషన్ ఫారమ్‌ల స్వీకరణ, నింపడం, సమర్పణ ప్రక్రియ గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో బాల్ రెడ్డి,బీర్ల శంకర్, రాకేష్,పన్నాల శ్రీనివాస్ రెడ్డి,నాగరాజు, బొల్గురి నాగరాజు,కాటపాక కుమార్, శ్రీనివాస్ కర్రె,బుచ్చి రెడ్డి,పాండురంగారెడ్డి,సతీష్, భరత్, ఆర్ఐ రాకేష్, సంబంధిత అధికారులు, బయో,కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ లు తదితరులు పాల్గొన్నారు.



# కమాన్ పూర్ మండలంలో కలెక్టర్ పర్యటన

**కమాన్ పూర్ తెలంగాణ చౌరస్తా:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం నాడు కమాన్ పూర్ మండలంలో పర్యటించారు ఈ పర్యటనలో మండల కేంద్రం లో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గుండారంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జూనియర్ కళాశాల, పెంచికల్పేట్ గ్రామంలోని సింగరేణి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గుండారం ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు బోధన అందించాలని సూచించారు. కొత్తగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయంలో మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ఆగస్టు 1వ తేదీ నుంచి అక్కడే కార్యకలాపాలు ప్రారంభించెల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని లేబర్ రూమ్, వ్యాక్సినేషన్ విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రి పనితీరును మెరుగుపరచడంతో పాటు ఓపి సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో తహసిల్దార్ వాసంతి తో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.




# చదువుతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు

- బాలికల ఉన్నత విద్యకు అండగా అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్
- 100 మంది విద్యార్థినులకు రూ. కోటి స్కాలర్ షిప్ లు మంజూరు
- ప్రపంచమే గౌరవించే విధంగా కష్టపడి చదివి ప్రతిభను చాటాలి
- విద్యార్థినులను సన్మానించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,
- బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష

**పెద్దపల్లి,తెలంగాణ చౌరస్తా :**

ప్రపంచాన్ని అధిగమించే శక్తి తెలంగాణ యువతలో ఉందని, చదువుతోనే సమాజంలో ప్రత్యేక గౌరవం లభిస్తుందని స్వేరో ఇంటర్నేషనల్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ అందిస్తున్న స్కాలర్ షిప్ లు ఆర్థికంగా ఎంతో బలాన్నిస్తున్నాయని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పదోతరగతి, ఇంటర్ విద్యనభ్యసించి ప్రస్తుతం ఉన్నత విద్యను కొనసాగిస్తున్న విద్యార్థినులకు ఈ ఉపకార వేతనాలు గొప్ప భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జీ స్కాలర్ షిప్ లు పొందిన విద్యార్థినులకు అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష విద్యార్థునులకు ఆఫర్ లెటర్స్ అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ, బీటెక్ , బీఎస్సీ నర్సింగ్ తో పాటు వివిధ అండర్ గ్రాడ్యుయేట్, డిప్లమా కోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన విద్యార్థినులకు కోర్సు పూర్తయ్యే వరకు ఏడాదికి రూ. 30 వేల చొప్పున ట్యూషన్ ఫీజు, ఇతర విద్యా ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థలకు చెందిన 127 మంది విద్యార్థినిలు స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకోగా, సుమారు వందమందికి రూ. కోటి స్కాలర్ షిప్ లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యలో రాణించాలని ఆయన సూచించారు. జీవితంలో విజయాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదలతో పాటు నిరంతర అధ్యయనం అవసరమన్నారు. ప్రముఖుల జీవిత చరిత్రలను చదవడం ద్వారా స్ఫూర్తి పొందాలని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించి దిశగా కృషి చేయాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నల్లవెల్లి శంకర్, సిరవేణి స్వప్న, స్వేరోస్ ఇంటర్నేషనల్ రాష్ట్ర నాయకులు కన్నూరి శ్రీశైలం, మహాదేవ్ గురూజీ, మేకల రవీందర్, స్వేరోస్ ఇంటర్నేషనల్ నాయకుడు వేల్పుల సురేందర్, కొంకని శేఖర్, జిల్లా అధ్యక్షులు మల్లారపు మహేందర్, ఉపాధ్యక్షులు మనోహర్, ఫిట్ అండ్ ఫ్యూచర్ జిల్లా అధ్యక్షులు మచ్చ రాహుల్, పలు కళాశాలల ప్రిన్సిపాల్ లు, పలువురు నాయకులు, విద్యార్థినుల తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో వివిధ కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చీటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు నమ్మొద్దు.
- మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

ప్రస్తుత సమాజంలో వివిధ రూపాల్లో జరుగుతున్న చీటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ఉద్యోగాలు,పెట్టుబడులు,రుణాలు,బంగారం,స్థలాలు,ఆన్‌లైన్ వ్యాపారాలు,లక్కీ డ్రాలు,విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు,సులభంగా లోన్,తక్షణ ఉద్యోగం,లాటరీ గెలుపు వంటి ఆశాజనక మాటలతో ప్రజలను నమ్మబలికి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.అలాంటి ప్రకటనలు,సోషల్ మీడియా పోస్టులు,ఫోన్ కాల్స్,మెసేజ్‌లను నమ్మి ఎవరూ మోసపోవద్దని హెచ్చరించారు.ఇటీవల కొందరు ఫేక్ డాక్యుమెంట్లు,నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి స్థలాలు,ఇళ్లు అమ్ముతున్నట్లు నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆస్తుల కొనుగోలు సమయంలో సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించి,అధికారిక ధృవీకరణ తీసుకున్న తర్వాతే లావాదేవీలు చేయాలని సూచించారు.అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని డబ్బులు అడగడం,ఫేక్ అకౌంట్లతో మోసాలు చేయడం,QR కోడ్ స్కాన్ చేయమని చెప్పి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు.అపరిచితులపై నమ్మకం ఉంచి ఆర్థిక లావాదేవీలు చేయవద్దని సూచించారు.విద్యార్థులు,యువత ఉద్యోగాల కోసం ప్రయత్నించే సమయంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలను మాత్రమే సంప్రదించాలని, ముందస్తుగా డబ్బులు అడిగే సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.మహిళలు బంగారం,చిట్ ఫండ్లు,ఆన్‌లైన్ షాపింగ్ వంటి విషయాల్లో ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు.ప్రజలు ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.చీటింగ్ కేసులపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని,మోసగాళ్లను చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు.ప్రజల అప్రమత్తతే మోసాలకు అడ్డుకట్ట వేయగలదు.అనుమానం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలి అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.



# మంత్రి హోదా పొందిన విజయ రమణారావు

- మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హర్షం
- బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా;**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పెద్దపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మంత్రి హోదా కనిపిస్తున్నట్లు జీవో నెంబర్ 42 విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కి శ్రీరాంపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ పక్షాన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.రాష్ట్ర మంత్రి హోదా పొందిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు (విజ్జన్న )కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,సర్పంచ్ బంగారి రమేష్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ మదాసి సతీష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,సర్పంచులు అరెల్లి రమేష్,జిన్న రామచంద్రారెడ్డి,మోహన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎనగంటి రవి దాగేటి రామచంద్రం,కిషోర్,ఎండి రహీం శ్రావణ్,అషడపు సురేష్ సల్పాల కుమార్,తాండ్ర కృష్ణ సురేష్. మల్లయ్య,సాగర్,గోవర్ధన్.రాకేష్,ఇనుగల లోకేష్,చెప్యాల సంపత్,శివ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# మహిళ క్రాంతి భవనం ను శంకుస్థాపన

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామంలో మంగళవారం గ్రామ మహిళా క్రాంతి భవనానికి శంకుస్థాపన, సీసీ రోడ్స్ లను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని అన్నారు.గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోశాల శైలజ సదానందం గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,వార్డు సభ్యులు బండ మల్లారెడ్డి పుల్లూరి అన్విత సాగర్ గొర్రె సుమలతహృదయ్ కుమార్, ఏపిఎం లవ కుమార్, వి.వో లు, గ్రామ మహిళా సంఘం సభ్యురాలు,గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.



# వరుణుడికై రెండవరోజు మోకాళ్ళ భజన

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

నారాయణపేట మండలం,కోటకొండ గ్రామంలో వర్షాలు లేక సమస్త జీవరాశి,రైతులు వేసిన పంటలకు నీరు లేక మొక్కలు ఎండిపోతున్నాయని కోటకొండ గ్రామంలో భక్తమండలి ఆధ్వర్యంలో రెండోరోజు మోకాళ్లపై భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ భజనలో సాయిలు,రమేష్,రాజు,మల్లేష్,నర్సింలు,భగవంతు,దస్థప్ప తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జీ సిగ్గుచేటు

- నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ....
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- ఏఐఎస్ బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ డిమాండ్



**హనుమకొండ, తెలంగాణ చౌరస్తా:**

న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష పేపర్ లీక్‌పై నిష్పక్షపాతమైన,సమగ్ర దర్యాప్తు జరపాలని ,అలాగే నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని విద్యార్థి, యువజన నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ పోలీసు చర్య దురదృష్టకరమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హకీమ్ నవీద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ మాట్లాడుతూ... నీట్ పేపర్ లీక్ ఘటన దేశంలోని విద్యా వ్యవస్థపై విద్యార్థులు,తల్లిదండ్రులకు ఉన్న నమ్మకాన్ని తీవ్రంగా దెబ్బతీసిందన్నారు.ప్రభుత్వ పరీక్షల విశ్వసనీయతపై విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్న సమయంలో,నీట్ పేపర్ లీక్ వంటి ఘటనలు విద్యావ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని తెలిపారు.నిజానిజాలను వెలికితీసేందుకు పారదర్శకమైన దర్యాప్తు జరిపి బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం,తమ ప్రజాస్వామ్య హక్కైన నిరసనను వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసు బలాన్ని ప్రయోగించడం తీవ్రంగా ఖండించదగినదని హకీమ్ నవీద్ అన్నారు.జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం,పలువురు విద్యార్థులు గాయపడినట్లు సమాచారం రావడం,అలాగే టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా ఆయన అభివర్ణించారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని,ఆ హక్కును అణచివేయడానికి ప్రభుత్వం చేసే ఏ ప్రయత్నమైనా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనపై సమగ్ర,స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు జరిపి అసలు నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని,బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదు చేసిన అన్నికేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బోయిని చంద్రమౌళి జ్ఞాపకార్థం బెంచీల ఏర్పాటు

**వరంగల్, తెలంగాణ చౌరస్తా:**

కాకతీయ ఉమ్మడి వరంగల్ ప్రైవేట్ హాస్టల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత బోయిని చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి స్వగ్రామమైన నవాబ్‌పేటలో గ్రామ ప్రజల సౌకర్యార్థం బెంచీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ...చంద్రమౌళి గారు సమాజ సేవకు అంకితభావంతో పనిచేసిన వ్యక్తి అని,వారి సేవలను చిరస్మరణీయంగా నిలుపుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.గ్రామస్తులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకతీయ ఉమ్మడి వరంగల్ ప్రైవేట్ హాస్టల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జినుకల లక్ష్మణ్ రావు,కోశాధికారి చింతల నాగరాజు,బీమారం ప్రెసిడెంట్ విజయ్,ఎర్రగట్టుగుట్ట హాస్టల్ యజమాని రాజేష్ తోపాటు అసోసియేషన్ సభ్యులు,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




# కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి జిల్లాకు ఏనాడు అందలేదు

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను కేవలం మెదక్, గజ్వేల్ జిల్లాల కోసమే ఉపయోగించుకుందని,ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క నీళ్లు కూడా ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మల్యాల, తారుపల్లి,మీర్జంపేట,కాల్వ శ్రీరాంపూర్ గ్రామాల్లో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.మల్యాల శివారులో నక్కల ఒర్రెపై బ్రిడ్జి 50 లక్షల నిధులతో,మీర్జాంపేట తారుపల్లి మధ్య బ్రిడ్జి ఒక కోటి 55 లక్షలు నిధులతో,వ్యవసాయ మార్కెట్ భవనం అండ్ ప్రహరీ నిర్మాణం కొరకు ఒక కోటి 50 లక్షలు, మీర్జాంపేటలో మహిళా భవనం నిర్మాణానికి 10 లక్షల నిధులతో,సిసి రోడ్డు 10 లక్షల నిధులతో,తారుపల్లిలో జిపి ప్రహరీ నిర్మాణానికి 20 లక్షల నిధులతో కల్వర్టు నిర్మాణానికి 15 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ 23 లక్షల నిధులతో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రహరీ గోడ 40 లక్షల నిధులతో ప్రభుత్వ విప్ విజయ రమణారావు శంకుస్థాపనలు చేశారు.ముందుగా గ్రామాలకు వచ్చిన ప్రభుత్వ విప్ కు సర్పంచులు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేవలం మెదక్ జిల్లా ప్రయోజనాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును ఉపయోగించుకున్నారని ,ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క నీళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు.ఇక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలపై విజయ రమణారావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఎక్కడా ఇవ్వలేదని ,కేవలం మెదక్ జిల్లా,గజ్వేల్,సిద్దిపేట ప్రాంతాలకే తరలించుకుపోయారని ఆరోపించారు.ఉమ్మడి జిల్లాలోని 6 లక్షల ఎకరాలకు కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సారెస్పీ ద్వారానే నీళ్లు అందుతున్నాయన్నారు "ఏ నియోజకవర్గానికి మీరు కాళేశ్వరం నీళ్లు ఏ ఊరికి ఇచ్చిర్రు? ఎన్ని వేల ఎకరాలకు ఇచ్చిర్రో ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక రాగానే కాళేశ్వరంను రిపేర్ చేస్తాం,అవసరమైతే రీకన్స్ట్రక్షన్ చేస్తాం."కాళేశ్వరం కూలిపోవడానికి నాటి కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలే కారణమని ధ్వజమెత్తిన ఎమ్మెల్యే విజయ రమణారావు,రాబోయే రోజుల్లో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు ప్రాజెక్టును రీకన్స్ట్రక్షన్ చేస్తామని,తుమ్మిడిహట్టి ద్వారా నీటిని తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షభావ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందన్న ఎమ్మెల్యే... రైతులు ముందుజాగ్రత్తగా పంటల మార్పిడి పాటించాలని సూచించారు. నాలుగు ఎకరాలు ఉన్న రైతులు రెండు ఎకరాల్లో వరి వేసి,మిగతా భూమిలో కంది, నువ్వులు,వేరుశనగ వంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు.గత ప్రభుత్వం శ్రీరాంపూర్ లోని 30 పడకల ఆసుపత్రిని 6 పడకలకు కుదించిందని విమర్శించిన ఎమ్మెల్యే,తమ ప్రభుత్వంలో 30 పడకల ఆసుపత్రిని 100 శాతం పునరుద్ధరించి తీరుతామని స్పష్టం చేశారు.ఎల్ నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి రైతులు ముందస్తు జాగ్రత్తగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు.4 ఎకరాల పొలం ఉన్న రైతులు 2 ఎకరాల్లో వరి, మిగతా భూమిలో నువ్వులు, కంది, పొద్దుతిరుగుడు లేదా వేరుశనగ వంటి పంటలు సాగు చేయాలని కోరారు.రాష్ట్రంలో ప్రస్తుతం 24 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు.డి.ఎ.పి.కి బదులుగా సూపర్, నానో ఎరువులు వాడటం పంటలకు ఎంతో లాభదాయకమని సూచించారు. 'ఎల్ నీనో' ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు వరితో పాటు ఆరుతడి పంటలు కూడా సాగు చేయాలని పిలుపునిచ్చారు.



**బస్సు ప్రారంభించిన విజయ రమణారావు**

మండలంలోని పెద్దరాతపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హుజ్రాబాబాద్ జమ్మికుంట నుంచి గోదావరిఖనికి వెళ్లే ఆ బస్సులు ప్రారంభించారు. ఈ బస్సు మండలంలోని ఇదులాపూర్, పెద్దరాతు పల్లి, కాల్వ శ్రీరాంపూర్, మొట్లపల్లి, మిర్జంపేట, కిష్టంపేట తదితర గ్రామాల నుంచి జమ్మికుంట చేరుకుంటుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, తహసిల్దార్ రాపెల్లి రాముడు, ఏ. వో .సంధ్య ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గజనవేణ సదయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎం.డీ మునిర్ ,ఆయా గ్రామాల సర్పంచ్ లు, మార్కెట్ డైరెక్టర్లు ,తదితరులు, పాల్గొన్నారు.